విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

సీపీఐ జిల్లా సమితి సభ్యునిగా పడాల గోవింద్

విశాలాంధ్ర - పెందుర్తి: భారత కమ్యూనిస్టు పార్టీ విశాఖ జిల్లా సమితి సభ్యునిగా పడాల గోవింద్ నియమించ బడ్డారు. ఈ సందర్భంగా గోవిండ్ మాట్లాడుతూ పార్టీ జిల్లా నాయకత్వం జిల్లా సమితి సభ్యునిగా నన్ను ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లాలో నా వంతు మరిన్ని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించి ప్రజా ఉద్యమాలు, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

23 నుంచి కరాటేలో శిక్షణ

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో గల నేతాజీ ఇంగ్లీషు మీడియం పాఠశాల ఆవరణలో ఈ నెల 23వ తేది నుండి ఇంటర్నేషనల్ స్టూడెంట్ కొపుఖన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని బ్లాక్ బెల్ట్ ఫస్ట్ దాన్ కరాటే మాస్టర్ కె.సురేష్ తెలిపారు. రెండు గంటల పాటు ఉదయం 5 నుండి 6 గంటల వరకు, సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. వివరాలకు 6303820393ను సంప్రదించాలన్నారు.

శెట్టిబలిజ సంఘాల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - అచ్యుతాపురం: మండలంలో గల శెట్టిబలిజ, యాత ఉపకుల సంఘాలు ఆధ్వర్యంలో చోడిపల్లి అమ్మవారి ఆలయం వద్ద ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశారు. వడిశల మురళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు. సుమారు వెయ్యి మందికి పైగా హాజరైన కార్యక్రమంలో గీత కార్మికుల పలు సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో యాత సంఘం చైర్మెన్ పిల్లి సుజాత నూకరాజు, డైరెక్టర్ వడిశల శ్రీనువాసరావు, సర్పంచ్ గండిబోయిన భాను వెంకట్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ మారథాన్ క్రీడాకారుడికి షూ అందజేత

విశాలాంధ్ర - అనంతగిరి: మండలం కొత్తూరు పంచాయితీ తం వ్మ న వ ల స గ్రామంలో ఉన్న కొర్ర గోపికి కొత్తూరు గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బూట్లు అందజేయడం జరిగింది. పూనేలో అంతర్జాతీయ మారథాన్ పోటీలకు వెళ్లుతున్న కొర్ర గోపికి బ్రాండెడ్ షూస్ అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ గొంప వెంకటరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

విశాలాంధ్ర - కోటవురట్ల: విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారం మెనూ ప్రకారం అందించి, విలువైన విద్య బోధించాలని ఎంఈఓ పి.అప్పారావు ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం స్థానిక మండల రిసోర్స్ పర్సన్ భవనంలో ఉపాధ్యాయులు మధ్యాహ్నం భోజనం నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు ప్రధాన ఉపాధ్యాయులు, మధ్యా హ్నా భోజనం పథకం నిర్వాహకులు పాల్గొన్నారు.

ముచ్చర్లలో సచివాలయం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ఆనందపురం: ముచ్చర్ల గ్రామంలో సచివాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు వినతిపత్రం అందజేశారు. ముచ్చర్ల గ్రామంలో ఏర్పాటు చేయవలసిన సచి వాలయాన్ని కనమాం గ్రామానికి మార్పు చేయడం వలన పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, పరిశీలన జరిపి ముచ్చర్ల గ్రామంలో సచివాలయం ఏర్పాటు చేయాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శినగం ఎర్రయ్య, మాజీ సర్పంచ్ లంక రమణ, అప్పలనారా యణ, గుసిడి ముత్యాలు, యువకులు సినగం గంగు నాయుడు, శివ గురు నాయుడు పాల్గొన్నారు.

స్పందన దరఖాస్తులను పరిష్కరించాలి

నర్సీపట్నం ఆర్డీవో జయరాం

విశాలాంధ్ర - నర్సీపట్నం: స్పందనలో వస్తున్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని ఆర్డీవో జయరాం సూచించారు. సోమవారం ఆర్డీవో కార్యాలయలో ఆయన ఆర్డీవోగా బాధ్యతలు తీసుకున్నాక మొదటి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఫిర్యాదులు ఇవ్వడానికి వచ్చిన దరఖాస్తులతో సౌమ్యంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అవినీతి శాఖా మంత్రిగా గుడివాడ: మాజీ ఎమ్మెల్యే పీలా

విశాలాంధ్ర - అనకాపల్లి: మంత్రి గుడివాడ అమర్నాథ్ రాష్ట్రంలోనే నెంబర్ వన్ అవినీతి మంత్రిగా మారారని టీడీపీ అనకాపల్లి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. గవరపాలెంలో గల పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో అడుగడుగునా అవినీతే తాండవిస్తుందని అన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ తన కమిషన్ల కోసమే ఆసుపత్రిని నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఎందుకు స్పందిం చడం లేదని ప్రశ్నించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ వైసీపీ నాయకుల చేతిలో కీలుబొమ్మగా మారిపోయారని ఆరోపించారు. విలేకర్ల సమావేశంలో కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సంచార పశు వైద్యశాలలో ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర - హుకుంపేట: వైఎస్ఆర్ పశు వైద్యశాలలో పని చేయుటకు డాక్టర్లు, టెక్నిషన్స్, డ్రైవర్లు కావాలని ఈఎంఆర్ఐ సంస్థ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పని చేయుటకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. వెటర్నరీ డాక్టర్‌కు బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ (రిటైర్డ్ అయిన డాక్టర్లు, ఫ్రెషర్లు డాక్టర్లు) దరఖాస్తులు చేసుకోవచ్చని, టెక్నిషియన్‌కు డిప్లమా ఎన్ వెటర్నరీ సైన్స్, డ్రైవర్‌కు 10వ తరగతి పాస్ అయిన ఏపీ లైసెన్స్ ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ నెల 22, 23 తేదీల్లో విశాఖ విమ్స్‌లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. వివరాలకు 9490088953కు సంప్రదించాలన్నారు.

ఎన్విరాన్మెంటల్ ఆడిట్‌లో ఏయూకు సెవెన్ గోల్డెన్ స్టార్ రేటింగ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఎన్విరాన్మెంటల్ ఆడిట్‌లో సెవెన్ గోల్డెన్ స్టార్ రేటింగ్ లభించింది. దీనికి సంబంధించిన సర్టిఫికేట్‌ను ఆడిట్ సంస్థ ఏయూకు అందజేసింది. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డికి కార్యాలయంలో ఐక్యూఏసి సమన్వయకర్త ఆచార్య డి.లలిత భాస్కరి ఎన్విరాన్మెంటల్ ఆడిట్‌లో సాధించిన రేటింగ్ సర్టిఫికేట్‌ను అందజేశారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం 50 శాతానికి పైగా సౌరవిద్యుత్ వినియోగించడం, గాలి నాణ్యత నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉండటం, ప్లాస్టిక్ రహితంగా, నో స్మోకింగ్ జోన్ గా నిలవడం పట్ల కమిటీ సభ్యులు ఏయూను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆచార్య జి.ఎం.జగన్నాథ రాజు, ఆచార్య కె.బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అరాచకాలను ఎండగట్టేందుకే ప్రజా చైతన్య యాత్ర

విశాలాంధ్ర - తగరపువలస : రాష్ట్రంలో వైసీపీ అరాచకాలను అరికట్టేందుకే ప్రజా చైతన్య యాత్ర చేపడుతున్నట్టు తెలుగుశక్తి అధ్యక్షులు బీవీ రావమ్ అన్నారు. జీవిఎల్ వైసీపీ తరపున విశాఖ నుంచి ఎంపీగా పోటీ చేయాలని, వైసీపీ, బీజేపీలు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో విశాఖ నుంచి ఎంపీగా ఎంవివి సత్యనారాయణ పోటీ చేయరని.. ఆయన బదులుగా వైసిపి టికెట్ తీసుకొని జివిఎల్ నరసింహారావు పోటీ చేయాలని ఎద్దేవా చేశారు. ఈనెల 26వ తేదీ నుంచి ప్రజా చైతన్య యాత్ర ప్రారంభిస్తున్నామని రామ్ తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి పాయకరావుపేట వరకు తొలి దశలో యాత్ర కొనసాగుతుందన్నారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను గంటా శ్రీనివాసరావు ఆవిష్కరించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో కాశీపురం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-దేవరాపల్లి: మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్-14 విభాగంలో ఈనెల 15వ తేదీన టి.అర్జాపురంలో జరిగిన రాష్ట్రస్థాయి సెలక్షన్ పోటీలలో చుక్కా రవి, డెక్క గౌతమి, అండర్ 17 విభాగంలో కక్కుల హేమలతలు ప్రతిభ కనబరిచినట్టు హెచ్ఎం నాగమణి తెలిపారు. కోచ్ వీడీ లక్ష్మిని, విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి సిహెచ్.రవీంద్రబాబు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రుల విద్యా కమిటీ చైర్మన్ అభినందించారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-రాంబిల్లి: 22 రోజులుగా నేవి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికై చేస్తున్న ఆందోళనా శిబిరంలోనే సోమవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మత్స్యకార పెద్దలు మాట్లాడుతూ తమకు ఉన్న 14 డిమాండ్లను పరిష్కరిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో 8 గ్రామాల నేవి నిర్వాసితులు, గొర్రె పెంపకం దారులు, చేనేత, గీత కార్మికులు, చేతి వృత్తిదారులు, నేవి నిర్వాసితుల ఐక్య వేదిక సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి ఎడ్ల వెంకటేశ్వరరావు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ పెదబాబు, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ శ్రీనాధు శ్రీనువాసరావు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, పిఏసిఎస్ పర్సన్ ఇంఛార్జ్ పెరుమాళ్ళ వెంకటరావు, ఉపాధ్యాయులు బివి జగన్నాథం, వి.సూర్యనారాయణ, వార్డ్ మెంబర్ వేమన గణేష్, పంచాయతీ కార్యదర్శి చీపురుపల్లి నాయుడు హాజరై గ్రంథాలయాల ఆవశ్యకతపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయం వద్ద ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఏర్పాటు చేసిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

స్ఫూర్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

కొయ్యూరు సీఐ స్వామినాయుడు

విశాలాంధ్ర - కొయ్యూరు: పోలీస్ శాఖ ఐటీడీఏల సమన్వయంతో నిర్వహిస్తున్న స్ఫూర్తి కార్యక్రమాన్ని గిరిజన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కొయ్యూరు సీఐ స్వామినాయుడు, కొయ్యూరు మంప ఎస్సైలు రాజారావు లోకేష్ కుమార్‌లు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఎస్సి జిడి కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఆసక్తిగల అర్హులైన గిరిజన నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు పోలీస్ శాఖ ఐటీడీఏల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వసతి శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మారుమూల ప్రాంతాల్లోని యువతకు కూడా చేరువయ్యే విధంగా జీడీ కానిస్టేబుల్ ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్ కరపత్రాలను వివిధ గ్రామాలకు అందజేశారు. ఈ అవకాశాన్ని గిరిజన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని సిఐ స్వామినాయుడు కోరారు.

సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం బోర్డును పునరుద్ధరణ చేసి భవన నిర్మాణ రంగం కార్మికులను ఆదుకోవాలని తుని, పాయకరావుపేట తాపి పనివారుల సంఘం అధ్యక్షులు మజ్జూరి నారాయణరావు డిమాండ్ చేశారు. స్థానిక సూర్యమహల్ జంక్షన్ వద్ద జరిగిన సమావేశంలో మజ్జూరి మాట్లాడుతూ ఈ నెల 26, 27, 28 తేదీలలో రాజమండ్రిలో జరిగే అఖిల భారత భవన నిర్మాణ కార్మిక సంఘం 7వ జాతీయ మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహాసభలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నేత కోన లక్ష్మణ్, చందా శ్రీనివాసరావు, పడాల ఎరకయ్య పాల్గొన్నారు.

జీవీఎంసీ ఏడీహెచ్ దామోదరావుకు పదోన్నతి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అర్టికల్చర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.దామోదరావు డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు మున్సిపల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక అధికారి వై.శ్రీలక్ష్మి జీవో జారీ చేశారు. ఉద్యాన వన విభాగపు అధికారిగా పూర్తి బాధ్యతలు చేపట్టనున్న దామోదరావును పలువురు అధికారులు అభినందించారు.

సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం

ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

విశాలాంధ్ర - యస్.రాయవరం: గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపడుతున్నట్టు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. సోమవారం మండలంలోని సర్వసిద్ధి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మాట్లాడుతూ ఈ పాఠశాల హైస్కూల్ స్థాయికి ఎంపిక చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన సేవలు అందించాలని వైద్యాధికారి శక్తి ప్రియకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.శ్రీనువాసురావు, ఎంపీడీఓ రామచంద్రమూర్తి, ఆర్ డబ్ల్యు ఎస్ జేఈ శ్రీనివాస్, సర్పంచ్ కురందాసు గణేష్, ఎంపీటీసీ రాము, వైసీపీ నాయకులు పొలిశెట్టి పెద ఈశ్వరరావు, అల్లాడ నాగరాజు, శ్రీపతిరాజు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు

విశాలాంధ్ర- యలమంచిలి రూరల్: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో కొక్కిరాపల్లి గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే యూ. వి.రమణమూర్తి రాజు(కన్నబాబు) ఇంటింటికి తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. చలిని సైతం లెక్క చేయకుండా ప్రజల సమస్యలు తెలుసుకోవాలని గొప్ప సంకల్పంతో ఉదయాన్నే కార్యక్రమాన్ని ప్రారంభించి గడపగడప తిరుగుతూ ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రాబోవు ఎన్నికల్లో మరల వైసిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్లకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపల్ చైర్మన్ పిల్లా రమకుమారి, ఎంపిపి గోవింద్, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, ఎమ్మార్వో రాణి అమ్మాజీ, ఎంపీడీఓ ప్రసాద్ రావు, మున్సిపల్ డిఈ వీరయ్య, మెప్మా సిఎమ్ఎమ్ పద్మావతి, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా, కౌన్సిలర్లు గొర్లె వెంకట్, సత్తిబాబు, మరినీశ్వరరావు, కో- ఆప్షన్ నర్సింహ మూర్తి, పట్టణ, మండల వైసీపీ అధ్యక్షులు ఎర్రయ్య దొర, త్రినాథ్, వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము, డాక్టర్ త్రినాథ్, కుమార్, వైసీపీ కార్యకర్తలు లక్ష్మణ్ పాల్గొన్నారు.

మత్స్యకార సహకార సొసైటీ రిజిస్ట్రేషన్ పూర్తి

విశాలాంధ్ర - రావికమతం: మత్స్యకార సహకార సొసైటీని ఏర్పాటు చేయాలన్న ధర్మవరం ఆదివాసీల డిమాండు ఎట్టకేలకు నెరవేరింది. ఆ గ్రామానికి చెందిన మత్స్యకార సహకార సొసైటీని మత్స్యశాఖ అధికారులు రిజిస్ట్రేషన్ చేయించారు. ధర్మవరంలోని ఆదివాసీలు కామునిగెడ్డ మినీ జలాశయంలో చేపల వేట ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. వారంతా శ్రీ పోతురాజుబాబు గిరిజన మత్స్యకార సహకారం సంఘంగా ఏర్పడి దానిని మత్స్యశాఖలో రిజిస్ట్రేషన్ చేయాలని గడచిన రెండేళ్లుగా కోరుతూ వస్తున్నారు. మత్స్యశాఖ అధికారులు స్పందించకపోవడంతో పలు సందర్భాల్లో ఆందోళనలు, జలాశయంలో జల దీక్షలు వంటివి చేపట్టారు. ఈ నేపథ్యంలో జి.చిరంజీవి అధ్యక్షుడిగా మరో ఏడుగురు డైరెక్టర్లు, కార్యవర్గ సభ్యులతో కూడిన మత్స్యకార సొసైటీని రిజిస్ట్రేషన్ చేయించి సంబంధిత కాపీని నర్సీపట్నం మత్స్యకార శాఖ అధికారిణి ఎం.ఆర్.జ్యోతి సోమవారం ధర్మవరంలో సొసైటీ ప్రతినిధులకు అందజేశారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ధర్మవరం మత్స్యకార సహకార సొసైటీకి రిజిస్ట్రేషన్ చేయించడం పట్ల ధర్మవరం ఆదివాసీలు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందరావు తదితరులు మత్స్య శాఖఅధికారులకు ధన్యవాదములు తెలిపారు.

ఏసీపీ త్రినాధ్‌కు అఖిలపక్ష నేతల అభినందనలు

విశాలాంధ్ర - గాజువాక: విశాఖ నగర సౌత్ జోన్ శాంతి భద్రతల విభాగం నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన తలియా త్రినాథ్‌కు అగనంపూడి అఖిలపక్షం శుభాకాంక్షలు తెలిపింది. సోమవారం ఆయన్ను కలసిన నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా త్రినాథ్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో గాజువాక ప్రాంత పోలీస్ స్టేషన్‌కి ఒక ప్రత్యేకత ఉందని పారిశ్రామిక ప్రాంతంగా, వ్యాపారంగంగా గుర్తింపు ఉండటంవల్ల రాష్ట్ర, అంతర్రాష్ట్ర విదేశాల నుండి అనేకమంది వస్తుంటారన్నారు. శాంతి భద్రతలు కాపాడడంలో పోలీస్ శాఖకు స్థానికులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, అగనంపూడి అర్టికల్చరల్ సొసైటీ అధ్యక్షులు నెల్లి శ్రీనివాసరావు, విశాఖ జిల్లా లైన్స్ క్లబ్ చైర్ పర్సన్ కడిమి హనుమంతరావు, విశాఖపట్నం పార్లమెంటు నియోజకవర్గం టిడిపి అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు పిల్లా రవి, అగనంపూడి ఈపీఎస్ కన్వీనర్ తలారి సంజీవరావు, అగనంపూడి సి డబ్ల్యు సి కార్యదర్శి వంకర రాము, అగనంపూడి ఉక్కు నిర్వాసిత యూత్ నాయకులు పిల్లా సురేష్, విందుల రాము తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మూడున్నరేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం

మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర - జి.మాడుగుల: అభివృద్ధికి నిదర్శనంటీడీపీ అని, వైసీపీ మూడున్నరేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని పాడేరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. సోమవారం జిమాడుగుల మండలం బీరం పంచాయితీ అనర్భ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో 100 కుటుంబాలు టీడీపీలో చేరాయి. గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మళ్ళీ టీడీపీ పార్టీ అధికారంలోకి వస్తే తప్ప మన ప్రాంతాలు అభివృద్ధి చేసుకోలేమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమెలి చిట్టిబాబు, మండల పార్టీ అధ్యక్షులు వంతల కొండలరావు, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కిముడు కళ్యాణం, పాటి బింబాబు, కె.పిన్నయ్య, బి.జగదీష్, రత్న కుమారి, కృష్ణమూర్తి, గబ్బడి కుమారి పాల్గొన్నారు.

గోపాలపట్నం కళా సేవా పీఠం ఆరు వసంతాలు పూర్తి

విశాలాంధ్ర- సింహాచలం: గోపాలపట్నం కళా సేవా పీఠం ప్రారంభించి ఆరు వసంతాలు పూర్తిచేసుకుని ఏడో వసంతంలో అడుగు పెట్టింది. శుభ సందర్భంగా కళాసేవా పీఠం అధ్యక్షులు చందు సుబ్బారావు అధ్యక్షతన జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు మాట్లాడుతూ "గడిచిన ఆరు వసంతాలుగా కళా సేవాపీఠం ఆధ్వర్యంలో మన సంస్కృతి, సాంప్రదాయాలకు అనుకూలంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు రాపేటి గంగు నాయుడు మాట్లాడుతూ ఆరు సంవత్సరాలుగా కళా సేవా పీఠం ఆధ్వర్యంలో కళా సేవతో పాటు సామాజిక సేవలో కూడా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ఆదరభిమానం పొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోన వెంకట్రావు, కొంతం నూక రాజేశ్వరరావు, మిద్దె అప్పారావు, కంపర కనకరాజు, పి.ఆదినారాయణ, ఎర్రి నాయుడు, బండారు త్రినాథ్, టి రామచంద్రరావు మొదలగువారు ప్రసంగించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సభ్యులందరూ ఎన్నుకొనడం జరిగింది.

నేడు ఉప ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - అరకులోయ: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర మంగళవారం అరకులోయ మండలంలో పర్యటిస్తారని రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. సోమవారం పర్యటన ఏర్పాట్లను పీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పానీ రంగిని గ్రామం వద్ద నిర్మించిన పెట్రోల్ బంకును ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం డుంబ్రిగుడ మండలం సాగర పంచాయతీ కిల్లో గూడ బాలికలు ఆశ్రమ పాఠశాలను ప్రారంభిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ కే వేణుగోపాల్ పాల్గొన్నారు.

సగర కులస్తుల చైతన్య యాత్ర

విశాలాంధ్ర - గాజువాక సిటీ : విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు జిల్లాల సగర కుల సంక్షేమ సంఘం చైతన్య యాత్రను గాజువాకలో చేపట్టింది. ఈ సందర్భంగా సగర కుల ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు గుర్రం నుకరాజు మాట్లాడుతూ ఈ సగర సంఘం చైతన్య యాత్ర ద్వారా నగరంలో ఏయే వార్డుల్లో ఎంతమంది సగర కులస్తుల కుటుంబాలు ఉన్నాయి ఎంత మంది సగర కుల జనాభా ఉన్నారో తెలుసుకుంటామన్నారు. రాజకీయంగా, ఆర్థికపరమైన రాయితీలను సాధించుకునేందుకు కార్యాచరణను రూపొందిం చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు సింహాచలం, ఉపాధ్యక్షులు రాంబాబు, రామయ్య, అప్పలనాయుడు, యూత్ ప్రెసిడెంట్ రమణ, పెంటయ్య, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయుక్తగా 10 అబులెన్స్‌లు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రజలకు ఉపయుక్తంగా 10 అంబులెన్స్‌లను కొనుగోలు చేసి జిల్లా కలెక్టర్‌కు అందించడానికి హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ విశాఖ్ రిఫైనరీ ముందుకు వచ్చింది. రూ 2.5 కోట్ల వ్యయంతో వీటిని కొనుగోలు చేసి జిల్లా కలెక్టర్‌కు అందిస్తారు. దీనికి సంబంధించిన ఒప్పంద పత్రాలపై హెచ్‌పిసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఇంచార్జ్) వి.ఆర్ వి.రతన్ రాజ్ సమక్షంలో చీఫ్ జనరల్ మేనేజర్(హెచ్ఆర్) కె.నగేష్ సంతకాలు చేశారు. ఒప్పంద పత్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జునకు అందజేశారు. హెచ్‌పిసిఎల్ సంస్థ సామాజిక బాధ్యతగా అత్యవసర సమయాలలో ప్రజలకు ఉపయుక్తంగా నిలచే విధంగా అంబులెన్స్‌లను అందించడం మంచి పరిణామమని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం రామలింగ రాజు తదితరులు పాల్గొన్నారు.

కాఫీ బకాయి నిధులు చెల్లించాలి

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: కాఫీ రైతులకు ప్రభుత్వం చెల్లిం చాల్సిన 30 కోట్ల కాఫీ ప్రోత్సాహక నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ బి పోతురాజు డిమాండ్ చేశారు. మండలంలోని గసభ పంచాయితీ శిమిలిగూడ గ్రామంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం కాఫీ రైతులతో సమావేశం నిర్వహించారు. ఏజెన్సీ వ్యాప్తంగా 11 మండలాల్లో లక్ష 30 వేల కుటుంబాలు కాఫీ పంటపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. సుమారు రూ 30 కోట్ల వరకు బకాయి ఉందన్నారు. ఆ నిధులు వెంటనే విడుదల చేయాలని ఈనెల 22న పాడేరులో ధర్నా చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వి సురేష్ కుమార్, గిరిజన సంఘ మండల కార్యదర్శి పి.సత్యనారాయణ, కాఫీ రైతులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌టీఎల్‌లో ల్యాబ్ సైన్స్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-గోపాల పట్నం: గ్రేటర్ విశాఖ 1571లో "ఇన్‌ఫ్రారెడ్ సిగ్నే చర్స్ అండ్ టెక్నాల జీస్'పై డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్‌కి చెందిన నావల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లాబొరేటరీ తన ల్యాబ్ సైన్స్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించింది. డాక్టర్ కమల్ నైన్ చోప్రా పలు అంశాలపై మాట్లాడారు. ఇంటర్నేషనల్ జర్నల్స్‌లో సహా 390 ప్రచురణలను స్ప్రింగర్ నేచర్‌తో సహా ప్రముఖ ప్రచురణకర్తలు ప్రచురించిన మూడు మోనోగ్రాఫ్‌లు నాలుగు పుస్తకాలను రచించారు. కార్యక్రమానికి ఎన్ఎస్‌టిఎల్‌లోని అత్యుత్తమ శాస్త్రవేత్త డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీనియర్ శాస్తువేత్తలు పివిఎస్ గణేష్ కుమార్, బివిఎస్ఎస్ కృష్ణకుమార్, డాక్టర్ ఎ.శ్రీనివాస్ కుమార్ పాల్గొన్నారు.

గిరిజన సహకార సంఘాలను బలోపేతం చేయాలి

విశాలాంధ్ర - జికేవీధి: అల్లూరి జిల్లా మన్యంలో సహకార సంఘాల అభివృద్ధికి మరింత కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జికేవీధి పీఏసీఎస్ అధ్యక్షుడు వసువరి ప్రసాద్ అన్నారు. 75 వసంతాల సహకార సంఘ ఉత్సవాల నేపథ్యంలో గూడెంకొత్తవీధి పీఏసీఎస్ ఆధ్వర్యంలో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతాలలోని రైతులకు సహకార సంఘం ద్వారా రుణ సహకారం అందించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ అధికారి సోమేశ్వర రావు, ఆడిట్ అధికారి మాధవ్, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ బుజ్జన్న, పిఏసిఎస్ సీఈవో చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

తాండవను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర - నాతవరం: అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నాతవరం మండలంలో ఉన్న తాండవ జలాశయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు. ఎటు చూసినా ఎత్తైన కొండలు పచ్చని చెట్లు కిలకలలాడే పక్షుల కేరింతలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. జలాశయ దిగువ భాగాన శ్రీ శ్రీ నల్లగొండమ్మ అమ్మవారి ఆలయంతో పాటు ఆహ్లాదం కలిగేలా చిన్న పార్కు ఉండటంతో పిక్నిక్ అనువైన ప్రదేశంగా ఉంటుంది. దూర ప్రాంతాల నుంచి ఎంతోమంది పర్యాటకులు పిక్నిక్‌లకు వస్తుంటారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరిచి పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని వారు ఆశిస్తున్నారు.

కృష్ణదేవిపేట పీహెచ్‌సీలో సిబ్బంది కొరత తీర్చాలి

విశాలాంధ్ర - నర్సీపట్నం: గొలుగొండ మండలం కృష్ణదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత తీర్చాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పిహెచ్‌సిలో సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండటంతో రోగులకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందటం లేదన్నారు. ఇక్కడ విధులు నిర్వహించిన ల్యాబ్ టెన్నిషియన్ ఇటీవల బదిలీ అయ్యారని, దీనికి తోడు 24 గంటలు పిహెచ్‌సిలో ముగ్గురు స్టాఫ్‌నర్సుల్లో ఇద్దరు మెటనర్టీ లీవ్‌పై వెళ్లడంతో రోగులకు వైద్య సేవలు పూర్తి స్థాయిలో అందని పరిస్థితి ఉందన్నారు. సిబ్బంది లేకపోవడంతో గ్రామీణ సబ్ సెంటర్లలో విధులు నిర్వహిస్తున్న ఎంఎల్‌హెచ్‌పి, పిహెచ్ఎన్, హెచ్ఈ ఇతర సిబ్బంది తాత్కాలికంగా రప్పించి డెలివరీలు, ఇతర వైద్య సేవలు అందించాల్సిన పరిస్థితి ఉందన్నారు. గతంలో ఇక్కడ పని చేసిన డాక్టర్ కూడా ఉన్నత చదువుల నిమిత్తం వెళ్లిపోవడంతో డాక్టర్ల కొరత కూడా ఉందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే విమర్శలు మాని పిహెచ్‌సిలో సిబ్బంది కొరత విషయంలో దృష్టిసారించి పోస్టుల భర్తీకి చొరవ తీసుకొని వైద్య సేవలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, బోయిన చిరంజీవి, లింగంపేట ఉప సర్పంచ్ లంక సత్యనారాయణ, వీసం వెంకటేష్, గడ్డం రమణ, నాతవరం మండల నాయకులు వేగిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూములు కాజేస్తున్న వైసీపీ రాబందులను తరిమికొట్టాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగరంలోని దసపల్లా భూములకు రెక్కలొచ్చాయని, సుమారు రూ.3వేల కోట్ల ఆ భూముల్లో వ్యాపార విస్తరణకు వైసీపీ భూ రాబందులు సిద్ధమవుతున్నారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ విమర్శించారు. ప్రభుత్వ అతిథి గృహం దరి సర్వే నంబర్లు 1196, 1197, 1027, 1028లలో సుమారు మూడు వేల కోట్ల రూపాయల విలువైన దసపల్లా భూములను వ్యాపార కార్యకలాపాలకు వినియోగించే అవకాశం లేకుండా 22ఏ లోనే ప్రభుత్వ భూమిగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద జనసేన ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మూర్తి యాదవ్ మాట్లాడుతూ నగరంలోని దశపల్లా లే అవుట్ సర్వే నంబర్లు 1196, 1197, 1027, 1028లలో 60 ఎకరాల భూములు ఉన్నాయి. వీటిలో 40 ఎకరాలు జీవీఎంసీ, వుడా, తూర్పు నావిక దళం సేకరించాయి, 5 ఎకరాలు ప్రభుత్వం వివిధ అవసరాలకు వినియోగించిందని, మిగతా 15 ఎకరాల భూమి కొన్నేళ్లుగా వివాదాల్లో ఉందన్నారు. ఎస్టేట్ అబాలిష్ మెంట్ చట్టం అమలులోకి వచ్చిన తరువాత ఈ దసపల్లా భూములకు అప్పటి అసిస్టెంట్ సెటిల్మెంట్ అధికారి గ్రౌండ్ రెంట్ పట్టా జారీచేశారని, 1981లో నాటి తహసీల్దార్ సర్వే అండ్ సెటిల్మెంట్ కోర్టులో అప్పీల్ చేయగా అప్పటి సర్వే శాఖ కమిషనర్ గ్రౌండ్ రెంట్ పట్టా రద్దు చేసి వివివా దాస్పద భూములను ప్రభుత్వానివేనని తేల్చారని పేర్కొ న్నారు. కొందరు క్రింది స్థాయి రెవెన్యూ అధికారులు కుమ్మక్కుతో వాస్తవాలను దాచి కోర్టుల నుంచి కొందరు ఉత్తరాలు పొందగా అత్యంత నిజాయితీ పరుడిగా పేరొంది ప్రస్తుతం ప్రధాన మంత్రి కార్యాలయంలో పనిచేస్తున్న అప్పటి జిల్లా కలెక్టర్, సీనియర్ ఐఏఎస్ అధికారి శేషాద్రి సుప్రీం కోర్టులో క్యురేటివ్ పిటీషన్ దాఖలు చేయించారన్నారు. కాలయాపన జరిగిం దన్న కారణంగా దానిని కోర్టు అంగీకరిం చకపోవడంతో ఆ తరువాత కలెక్టర్‌గా వచ్చిన మరో నిజాయితీ పరుడైన అధికారి యువరాజ్ 2015లో సర్వే శాఖ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ లను నిషేధిస్తూ దశపల్లా భూములను 22ఏ లో చేరుస్తూ జీవో 657 జారీ చేశారని, అయినా, సుమారు మూడు వేల కోట్ల రూపాయల విలువైన ఈ దసపల్లా భూములను కాజేయడానికి ప్రయివేట్ వ్యక్తులు కొన్నేళ్లుగా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్, పీఏసీ సభ్యులు కోన తాతారావు,ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ పసుపులేటి ఉషా కిరణ్, చోడవరం ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు, కార్పొరేటర్ వసంత లక్ష్మి, వీర మహిళ కోఆర్డినేటర్స్ త్రివేణి,నాగలక్ష్మి,కళా,శాలిని, తెలుగు లక్ష్మీ,సారని దేవి,దుర్గా,మంగగారు, కృష్ణయ్య, శాకారి శ్రీనివాస్, శివప్రసాద్, పీల రామకృష్ణ, భోగిల శ్రీనివాస పట్నాయక్, జీకే,ప్రసాద్, ధర్మేందర్, సాయికుమార్ పాల్గొన్నారు.

ప్రాచీన కళలను ప్రోత్సహించాలి: కౌన్సిలర్ సంతోష్

విశాలాంధ్ర - యలమంచిలి: ప్రాచీన కళలను ప్రోత్సహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకో వచ్చుని కొత్తపాలెం వార్డ్ కౌన్సిలర్ రాపేటి సంతోష్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో కొత్తపాలెం రామాలయంలో గ్రామస్తులంతా కోలాటం గురువు చీపురుపల్లి భాస్కర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన కౌన్సిలర్ సంతోష్ మాట్లాడుతూ కొత్తపాలెం ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పూర్వం నుండి ఉండడంతో రామాలయం, శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో భజనలు నిర్వహిస్తూ అదనంగా కోలాటం, చిటికెలు నేర్చుకొని పరిసర ప్రాంత ప్రజలను కూడా చైతన్యం కలిగించారని అన్నారు. చీపురుపల్లి భాస్కర్‌రావు చిన్నవయసులోనే కోలాటం గురువుగా మా గ్రామస్తులకే కాకుండా కోటవురట్ల, కసింకోట, ఎలమంచిలి మండలాల్లో పలు గ్రామాల్లో శిక్షణ ఇచ్చి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆదారి జగన్నాధరావు, మల్ల దుర్గ నాయుడు, దాడి లక్ష్మణరావు, కోలాటం బృందం మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో రక్తదానంపై అవగాహన

విశాలాంధ్ర - పెందుర్తి: స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రారంభ సదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎస్ ఈ ఫ్లోరా తెలియజేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా డాక్టర్ శ్రీనివాసరావు, గౌరవ అతిథులుగా డాక్టర్ దేవరాజు, జాన్ సంతోష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రెసిడెంట్ టీ.తియోపిల్లస్ మాట్లాడుతూ నేటి సమాజానికి రక్తదానం యొక్క ఆవశ్యకతను, రక్తంలో హిమోగ్లోబిన్ పెంచుకునే మార్గాలను విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. ముఖ్య అతిథి డాక్టర్ శ్రీనివాసరావు విద్యార్థులకు ప్రతి రక్తపు చుక్క ఒక మనిషి ప్రాణాన్ని కాపాడుతుందన్నారు. అంతేకాక ఈ రెడ్ క్రాస్ సొసైటీ రక్తాన్ని దానం కూడా చేస్తుందని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఆవశ్యకత ఉన్నవారందరికీ ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ద్వారా రక్తం పంపిణీ చేయబడుతుందని తెలిపారు. అతిధులను ఆదర్శ్ డిగ్రీ కళాశాల యాజమాన్యం గౌరవ సన్మానాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ బాల్చన్, ఏవో రవిబాబు, అధిక సంఖ్యలో కళాశాల విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ 3 యూనిట్ల ఆఫీసర్లు మంజుల, గౌతం బాబు మరియు అచ్చమ్మ పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని కొత్తూరు కేజీబీవీ పాఠశాలలో 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పుస్తకాలను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా సూర్ రెడ్డి బాబూరావు మాస్టార్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివితే, ప్రతీ రంగంలోను అమ్మాయిలే ప్రథమ స్థానంలో ఉంటారు అని అన్నారు. ఇక్కడ చదువుతున్న ప్రతీ విద్యార్థికి ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తును అందించడానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సపోర్ట్ చేస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొగ్గ ఎరుకునాయుడు మాస్టర్, లెక్కల నారాయణరావు మాస్టార్, ట్రస్ట్ ఉపాధ్యక్షులు సింగంపల్లి అర్జున, ట్రస్ట్ సెక్రెటరీ లింగంపల్లి అచ్చిబాబు, లెక్కల కోటేశ్వరరావు, ఎల్.సత్య నారాయణ, కే.లత, బి.భారతి, మహిళా పోలీస్ లావణ్య, కేజీబీవీ విద్యార్థులు ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

పాఠశాలలో నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీపీ

విశాలాంధ్ర - జీకేవీధి: జీకేవీధి మండలంలో పాఠశాలలో జరుగుతున్న నిర్మాణపనులను ఎంపీపీ బోయినకుమారి పరిశీలించారు. జీకే వీధి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గుమ్మల గొంది గ్రామంలో పర్యటించినప్పుడు గ్రామంలో పాఠశాల భవనం లేదని గ్రామస్తులు విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్ సుశాంత్‌కుమార్‌తో మాట్లాడి పాఠశాల నిర్మాణం కొరకు రూ. 2.50 లక్షల రూపాయల వరకు మంజూరు చేయించారు. దీంతో గుమ్మలగుంది విద్యార్థుల పాఠశాల భవనం ఇబ్బందులు కాస్త తీరినట్లు అయింది. ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో ఏర్పాటు చేస్తున్న పాఠశాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజులమ్మ, జీకే వీధి మండలం వైసీపీ పార్టీ యూత్ అధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఆశయ సాధనకి కృషి

విశాలాంధ్ర - విశాఖసిటీ: సీఎం ఆశయ సాధనకు కృషి చేస్తూ రాష్ట్రం లోని నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాధి కల్పనకు తన శక్తి మేరకు పనిచేస్తానని ఆంధ్ర ప్రదేశ్ స్కిల్స్ ట్రైనింగ్ జాబ్ ఫెయిర్స్ సలహా దారు గాదె శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమ వారం ఎంపీ, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయి రెడ్డి ను కలసి కృతజ్ఞతలు చెప్పారు. యువత ఉద్యోగ కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్య మంత్రి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని విజయసాయి రెడ్డి తనకి సూచించా రన్నారు. సీఎం నమ్మకాన్ని నిలబెడుతూ అయన లక్ష్యం కోసం సైనికునిలా పనిచేస్తానని ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి తెలిపారు.

రైతులు ఈ క్రాప్ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలి

విశాలాంధ్ర-యలమంచిలి రూరల్: యలమంచిలి సబ్ డివిజన్ పరిధిలో నాలుగు మండలాల్లో ఉన్న రైతులు ఎవరైతే ఈ క్రాప్ నమోదు చేసుకున్న ప్రతి రైతు తమ పరిధిలో గల రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈ పంట నమోదు ధృవీకరణ పత్రాలను తీసుకోవాలని యలమంచిలి సబ్ డివిజన్ ఇన్ చార్జ్ ఏడిఏ సుమంత వి ఎ ఎ లకు ఆదేశించారు. అలాగే రబీ సీజన్లో సాగు చేసే మినుము,పెసర వంటి విత్తనాలు కావలసిన రైతులు ముందుగా రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పంట లో నమోదు చేసుకున్న ప్రతి రైతు ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోలం బిడి,ఎన్ ఎఫ్ ఎస్ ఎమ్ అన్ని పదకాలును సకాలంలో పూర్తి చేయాలని వి ఎ ఎ, వి.హెచ్. ఎ ల రివ్యూ మీటింగ్ లో ఏడిఏ సుమంత సూచించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల్లో పనిచేస్తున్న వ్యవసాయ గ్రామ సహాయకులు, వ్యవసాయ అధికార్లు సౌజన్య, ఉమాదేవి, శంకర్, గోవిందు ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.

సద్గురు వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన

విశాలాంధ్ర-దేవరాపల్లి: మండలంలోని నాగయ్యపేట గ్రామంలో సద్గురు వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేటికీ వారం రోజుల నుంచి అభాగ్యులైన పేదలకు రోజు మధ్యాహ్నంపూట అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి పంచాయతీలోని కొందరు పెద్దల సహాయ సహకారాలతో తమకు తోసిన కాయ గూరలు పలు రకాల పండ్లు, వంట సామాగ్రికి అవసరమైన ముడి సరుకులను అందజేస్తున్నారు. సోమవారం మండల ఈఓపిఆర్డి కే.ఉషశ్రీ చేతుల మీదుగా 50 మంది పేదలకు భోజనం పెట్టారు. ఈ నిత్య పేదల అన్నదాన కార్యక్రమం మరింత మెరుగ్గా కొనసాగేందుకు అందరి సహాయ సహకారాలు అవసరమని ఆ గ్రామ పెద్దలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కరి సింహాద్రి నాయుడు, ఆదిరెడ్డి సూర్యనారాయణ, మహిళా పోలీసు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కేటాయించిన "టిడ్కో" గృహాలలో తక్షణమే చేరండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: లబ్ధిదారులకు కేటాయించిన "టిడ్కో" గృహాలలో తక్షణమే చేరాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ మేరకు కమిషనర్ కు "స్పందన"లో కొంతమంది లబ్ధిదారులు పెట్టుకున్న ఆర్జీల మేరకు ఆయన ఫేజ్-1లో నిర్మించిన గృహాలు అన్ని సదుపాయాలతో పాటు రిజిస్ట్రేషన్, "బ్యాంకు లోను" పూర్తయిన లబ్ధిదారులందరూ వారివారికి కేటాయించిన గృహాలను స్వాధీనం చేసుకొని నివాసం ఉండాలని ఆదేశించారు. ఇంకనూ ఏమైనా మౌళిక సదుపాయాలను కల్పించవలసిన యెడల వాటిని స్థానిక అధికారుల సహకారంతో ఆ పనులను పూర్తిచేసుకుని నివాసం ఉండాలన్నారు. అలాగే అధికారులు ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా ఫేజ్-1 లో నిర్మించిన "టిడ్కో" గృహాలకు అన్ని సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు.

యూటీఎఫ్‌పై ఆరోపణలు చేయడం తగదు

విశాలాంధ్ర - ముంచింగిపుట్: గిరిజన ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ ప్రత్యేక డిఎస్సి సాధించి గిరిజన ఉపాధ్యాయుల ఉద్యమాన్ని ఉదృతం చేస్తున్న ఏపీ యూనైటెడ్ ఉపాధ్యాయుల ఫెడరేషన్‌ని విమర్శించే నైతిక హక్కు జె.ఏ.సి. నాయకుడు రామారావు దొరకు లేదని ముంచంగిపుట్టు మండల యూ.టీ.ఎఫ్ నేతలు ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. ఆదివాసి జె.ఎ.సి పేరిట రామారావు దొర యు.టి.ఎఫ్. పై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.ధర్మారావు, మండల అధ్యక్షుడు ఆర్. పుండరీ మాట్లాడుతూ జీవో నెంబర్ 3 రిజర్వేషన్ సాధన కోసం సుప్రీం కోర్టులో న్యాయ పోరాటం చేస్తున్న గిరిజన సంఘంకు రాష్ట్ర వ్యాప్తంగా మద్దతు ఇస్తు జీవో నెంబర్ 3 రిజర్వేషన్ సాధన ఉద్యమంలో యు. టీ. ఎఫ్. అగ్ర భాగంలో ఉందని దీనిని విమర్శించే హక్కు రామారావుకు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఎస్ గోపి, సిదేశ్వరరావు, ధనపతి, బుదు రాజు, సుభద్ర, రేణుక పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

విశాలాంధ్ర - అనంతగిరి: విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఎంపీపీ శెట్టి నీలవేణి అన్నారు. కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న జయంతి తాడిగుడ జలపాతంలో ప్రమాదవశాత్తు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు జయంతి మృతిపై ఎంపీపీ చెట్టి నీలవేణి సంతాపం వ్యక్తం చేశారు. కళాశాలలో నెలకొన్నటువంటి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ప్రహరీ నిర్మాణాన్ని చేపట్టాలని నీటి సరఫరాను నిరంతరం ఉం డేలా చూడాలని ప్రిన్సిపల్ సునంద ఎంపీపీ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు ఎంపీడీవో శ్రీ హర్షిత్, డిప్యూటీ తహసి ల్దార్ లత్సాపాత్రుడు, ఏఎస్ఐ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

లోకులగాంధీకి జనజాతి గౌరవదీప్

విశాలాంధ్ర - పాడేరు: జనజాతి గౌరవ దివస్ సందర్భంగా స్వర్గీయ లోకులు గాంధీకి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కేంద్ర గిరిజన సంక్షేమశాఖ అర్జున ముండ న్యూఢిల్లీలో జనజాతి గౌరవా పురస్కార అవార్డ్ స్వర్గీయ గాంధీ, లోకులు కిరణ్ మాస్టర్‌కి ఇచ్చినట్టు బీజేపీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో విశిష్ట మానవ సేవలు ఎన్‌జీఓ ద్వారా మెడికల్, బ్లడ్ డొనేషన్ క్యాంపులు పెట్టడం జరిగిందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో కాకుండా అతను గతములో యువకులకు క్రీడా రంగ అభివృద్ధికి ఎన్‌జీఓ ద్వారా కృషి చేయడమే కాకుండా, బిజెపి పార్టీ ద్వారా ఉన్నత పదవులు చేసి ప్రజలకు, ప్రజా సేవ చేయడం వలన అవార్డులు ఇస్తూ, దేశములో 11 మందికి ఈ అవార్డు దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు పాంగి రాజారావు, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర కాఫీ మెంబెర్ కురుస ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి మట్టం శాంతకుమారి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కూడా కృష్ణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ రాఘవేంద్ర, యువ మోర్చా కార్యవర్గ సభ్యులు నందలి ఉమామహేష్, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షులు తంగుల సత్యవతి, మండల గిరిజన మోర్చా అధ్యక్షులు అన్నంతయ్యా, అరకు మండల అధ్యక్షులు రామచందర్, గొల్లోరి బలరాం, సల్ల రామకృష్ణ, కేంద్ర ఫిలిం సెన్సర్ బోర్డు మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

క్రియా రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఈ నెల 19, 20 తేదీలలో కాకినాడ జేఎన్‌టీయూలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రియ (పిల్లల పండుగ) పోటీల నందు శ్రీ ప్రకాష్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బృందగానం, వాద్యసంగీతం, మోనో యాక్షన్, వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్, లఘు నాటికలు, మిమిక్రీ, క్విజ్ తదితర పోటీలందు ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేతలు సి హెచ్ వి కే నరసింహారావు, సి హెచ్ విజయ్ ప్రకాష్, ప్రిన్సిపల్ మూర్తి, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

వరి కోతలు ప్రారంభం

విశాలాంధ్ర - మాకవరపాలెం: గ్రామాల్లో వరి కోతలు ప్రారంభ మయ్యాయి. పలు గ్రామాల్లో రైతులు వరిసాగు చేపట్టారు. ముందుస్తుగా నాట్లు వేసిన ప్రాంతాల్లో ఇప్పటికే వరి పంట చివరి దశకు చేరుకుంది. ఈ నేపధ్యంలో రెండు రోజులుగా కొండలఅగ్రహార, వజ్రగడ, గిదుతూరు, మల్లవరం ప్రాంతాల్లో వరి కోతలు ప్రారంభించారు. మిగిలిన గ్రామాల్లోనూ మరో పది రోజుల్లో కోతలు చేపట్టనున్నట్లు ఏఓ చిరంజీవి తెలిపారు.

లింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం మండలం వీరభూపతి అగ్రహారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పార్వతీ సమేత రామ లింగేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని ముక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గోపాల్ ఆలయానికి వచ్చిన భక్తులకు సామూహిక అభిషేకాలు నిర్వహించారు.

పోరు బాట పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర - జీకేవీధి: సంక్షేమం, గురుకుల హాస్టల్‌లో పెరిగిన ధరలు అనుకూలంగా మెస్ చార్జీలు విద్యార్థులకు పెంచాలని తదితర డిమాండ్లతో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. వ్యిర్థులను నాణ్యమైన మెనూ అమలు చేసి పౌష్టి కాహారం అందించాలని, విద్యార్థులకు సన్నబియ్యం సరఫరా చేయా లని, విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచి సక్రమంగా అమలు చేయాలని, శిధిలావస్థలో ఉన్న హాస్టల్ భవనాలను పునరుద్ధించాలని, అద్దె భవనంలో నడుపుతున్న వసతి గృహాలను సొంత భవనాలు నిర్మించాలని, విద్యార్థిని విద్యార్థులకు అదనపు మరుగుదొడ్లు నిర్మించి రక్షణ మంచినీటి సౌకర్యం కల్పించాలని, వసతి గఅహంలో చదువుకునేందుకు రీడింగ్ రూమ్లు లైబ్రరీలు స్టడీ టేబుల్ కుర్చీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జికేవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ నాయకులు గుంట బుజ్జిబాబు, కళ్యాణి పాల్గొన్నారు.

చౌడువాడలో అన్న సమారాధన

విశాలాంధ్ర - కె.కోటపాడు: మండలంలోని చౌడువాడ గ్రామంలో గల శిరిడి సాయిబాబా 26వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం భారీగా అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు రాజి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబా ఆలయం వద్ద ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాన్ని స్వీకరించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న సమాధాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాడి ఎరుకునాయుడు. వైఎస్ఆర్సిపి మండల నాయకులు దాట్ల శివాజీ రాజు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ ఏటుకూరు రాజేష్, పిఎసిఎస్ అధ్యక్షులు రాజి మోది నాయుడు, పాల సొసైటీ మాజీ అధ్యక్షులు కుమార ఎర్రి నాయుడు, వార్డు మెంబరు చల్ల సురేష్, చల్లపల్లి శ్రీనివాసరావు, వారధి అప్పారావు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన త్రినేత్రుని ఆలయాలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని రాష్ట్ర పోస్ట్ మాస్టర్ జనరల్ మూర్తి దంపతులు దర్శించుకున్నారు. అదేవిధంగా కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో 98, 92, 94 89 వార్డుల్లో ఉన్న శివాలయాలు, సింహాద్రి అప్పన్న క్షేత్ర పాలకులు కాశీవిశ్వేశ్వర స్వామి, బాల త్రిపురాంతక స్వామి వారిని మహిళా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని నేతితో దీపాలు వెలిగించి, అభిషేకాలు, అర్చనలు చేయించారు.

జ్ఞానకుసుమాలను పండించే పూలవనం గ్రంథాలయం

విశాలాంధ్ర - పాయకరావుపేట: జ్ఞానకుసుమాలను పండించే పూల వనాలు గ్రంథాలయాలని సిఐ అప్పలరాజు అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో సోమవారం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యా యుడు, ప్రముఖ కవి లింగాల యాజ్ఞవల్క్య శర్మ, మండల విద్యాశాఖాధికారి కె.నాగేంద్ర గాంధీ, వైద్యా ధికారి మురళి కృష్ణారెడ్డి, దాడి కన్నారావు, అచ్యుతరావు, సీతారామ్మూర్తి, బొడసకుర్తి శ్రీనివాసరావు, తాళ్ళరావు, సీతారామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కోటి తులసి కోటి కుంకుమార్చన

విశాలాంధ్ర - అనకాపల్లి: శ్రీ గౌరీ పంచాయతీ దేవాలయంలో కోటి తులసి పత్రి పూజ కోటి కుంకుమ పూజలు పూర్తయ్యాయి. అర్చక ఎగ్జామినర్ బంకుపల్లి సత్యనారాయణ, వెంపరాల చంద్రశేఖర్ శర్మ, అంపోలు గోపాలకృష్ణశర్మ ఆధ్వర్యంలో యాగశాలలో సోమవారం ఉదయం పూర్ణాహుతి, శాంతి కళ్యాణం, వసంత ఉత్సవం 3000 మందికి భారీ అన్న సమారాధన, అనంతరం ఊరేగింపుగా ఈ పది రోజులు పూజ చేసిన తులసి పత్రిని శారదా నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధ రమణాజీ, కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ, ఆళ్ల రామలక్ష్మి నర్సింగరావు, పెంటకోట బాలకృష్ణ, పెంటకోట ఉమామహేశ్వరరావు, పొందూరు సూర్యానారాయణ మూర్తి, శేషు తేజ పాల్గొన్నారు.

కాంతిలాల్ దండే ఉత్తర్వులను వ్యతిరేకించిన ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర - పాడేరు: గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ఇతరుల ప్రవేశం నిషేధమని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వుల జారీని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) వ్యతిరేకిచింది. అల్లూరి జిల్లాలో భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ప్రత్యేక సమావేశంలో హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు మాట్లాడుతూ కాంతిలాల్ దండేని ఎస్ఎఫ్ఐ సూటిగా ప్రశ్నిస్తుందన్నారు. అల్లూరి జిల్లా పాడేరు ఐటీడీఏ పరిధిలో 122 ఆశ్రమ పాఠశాలలో వర్కర్స్, హెల్త్ వర్కర్స్, వాచ్మెన్, ఉపాధ్యాయులు, మెనూ ఇంప్లిమెంటేషన్, నాణ్యమైన విద్య వీటిని మరిచిన ఆయన ఇతరుల ప్రవేశం లేదని ఆదేశాలు జారీ చేయడం తగదన్నారు. సొంత నిర్ణయాలు తీసుకుని వ్యవస్థను భ్రష్టు పట్టించకూడదని హెచ్చరించారు. అల్లూరి జిల్లాలో విద్యార్థులు మరణించినా పట్టించుకునే నాధుడే లేడని వాపోయారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రసాద్, వరహాలు, మండల నాయకులు మచ్చ రాజు, మాణిక్యం పాల్గొన్నారు.

ఘనంగా రుద్రాక్ష పూజలు

విశాలాంధ్ర - వద్మనాభం: కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో మండలంలోని ప్రతి శివాలయం వద్ద భక్తులు బారులు తీరారు. ప్రతిచోట శివనామస్మరణతో మారుమోగింది. పలు శివాల యాల్లో రుద్రాభిషేకాలు నిర్వహించారు. పురాతన దేవాలయమైన కురవల్లి గ్రామంలో గల శ్రీ రామచంద్ర రామలింగేశ్వర ఆలయంలో భారీ ఎత్తున ఘనంగా రుద్రాభిషేకాలు నిర్వహించారు. కృష్ణాపురం పంచాయతీలో సుమారు 3000 మందికి భారీ అన్నసంతర్పణ చేపట్టారు.

మెట్ట మీదపాలెంలో భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో పాలవలస పంచాయతీ మెట్ట మీద పాలెం గ్రామంలో కొలువైయున్న శ్రీ శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ సహిత శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య లక్ష్మీ గణపతి ఆలయంలో కార్తీక మాసం నాలుగవ సోమవారం పురస్కరించుకొని భారీగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానానికి భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రౌతు శ్రీను 6000 రూపాయలు విరాళం ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు బంక మహేష్, గుడ్ల రమేష్ తమ వంతుగా విరాళాలు అందించారు. గుడి యాజమాన్యం డైరెక్టర్‌ను నాగోతి నర్సింగరావు, నాగోతి బుజ్జి శాలువ కప్పి సన్మాచారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర - రావికమతం: కార్తీకమాసం ఆఖరి సోమవారం కావడంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొత్తకోట, రావికమతం, మేడివాడ గ్రామాలలో వున్న శివాలయాల్లో తెల్లవారుజాము నుంచే భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు దీపాలు వెలిగించారు. కొత్తకోట శివాలయంలో ఆలయకమిటీ ఛైర్మెన్ గుమ్ముడు దొరబాబు, పెనుగొండ, మల్లేశ్వరరావు, సర్పంచ్ లోవరాజు, ఉప సర్పంచ్ దేవా తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామానికి చెందిన వ్యాపారి కేదారశెట్టి రాజేష్ దంపతులు, ఎర్రకృష్ణ దంపతులు, పెనుగొండ పండు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేసారు.

విద్యార్థులకు యూనిఫారం వితరణ

విశాలాంధ్ర - పరవాడ: విశాఖ స్టీల్ మహిళా సమితి, సత్య సాయి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ధర్మారాయుడుపేట జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు వైట్ యూనిఫారం వితరణ చేశారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై 3నుంచి 9వ తరగతి చదువుతున్న160 మంది విద్యార్థులకు వైట్ యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోటూరు నాయుడు, పాఠశాల కమిటీ చైర్మన్ జి.బాబూరావు, సేవా సమితి సభ్యులు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వారం రోజుల పాటు శిక్షణకై మున్సిపాలిటీకి ట్రైనీ కలెక్టర్

విశాలాంధ్ర - యలమంచిలి: ప్రభుత్వ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి ఆచరణాత్మక శిక్షణకై యలమంచిలి మున్సిపాలిటీకి వారం రోజుల పాటు 2020 బ్యాచ్ కి చెందిన పెద్దిటి దాత్రి (ఐఎఎస్) రెడ్డిని ట్రైనీ కలెక్టర్‌గా నియమించారు. ఈ వారం రోజుల పాటుగా మున్సిపాలిటీకి సంబంధించిన పలు విషయాలపై ఆమె శిక్షణ పొందనున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణితో పాటుగా మున్సిపల్ చైర్మన్ పి.రమాకుమారి, వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తాలు ఆమెకు శు భాకాంక్షలు తెలియజేశారు

గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డులో సోమవారం సాయంత్రం గడవగడప మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, జీవీఎంసీ 95వ వార్డు ముమ్మన దేముడు మాట్లాడుతూ రాష్ట్రంలో వై.యస్.జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ అన్నంరెడ్డి అజయ్, వైసీపీ నాయకులు చినబాబు, రోమాల నూకరాజు, నాగేంద్ర కుమార్, పేరూరి ప్రకాశం, బల్లంకి శివ, సంజీవ్, బొడ్డు ప్రసాద్, కె.వి.ఆర్ లక్ష్మి, భవాని, ప్రసన్న, సూర్య కుమారి, కృష్ణ మూర్తి, చిన్నం నాయుడు, వరూధిని పాల్గొన్నారు.

అక్రమ గ్రావెల్ స్థలాన్ని పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: మడుతూరులో అక్రమ గ్రావల్ జరిగిన స్థలాన్ని అధికారులు సందర్శించారు. అక్రమ గ్రావల్ త్రవ్వకాలు జరిగినట్లు పత్రికల్లో ప్రచురించడంతో విశాఖ మైనింగ్ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి గ్రావల్ జరిగిన ప్రాంత మంతటా కొలతలు వేసారు. అక్రమ గ్రావల్ దందా విచారణకై జనసేన నాయకురాలు మోటూరు శ్రీవేణి స్పందనలో ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఆర్ఐలు, విఆర్ఒ సత్యవతి, నీరుకొండ సతీష్, పట్నాల రమేష్, నానిపల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

బీట గ్రామంలో సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - ముంచింగిపుట్: మండలంలో గల సుజనకోట పంచాయతీకి చెందిన బీట గ్రామంలో సిసి రోడ్డు, తాగునీటి వంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంగడ నీలకంఠం డిమాండ్ చేశారు. సోమవారం బీట గ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 14వ,15వ ఆర్థిక సంఘం నిధులు, పంచాయితీరాజ్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించకుండా యదావిధిగా విడుదల చేయాలని అన్నారు. బీట గ్రామంలో త్రాగునీరు,సిసి రోడ్లు సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు. అనంతరం గ్రామంలో ప్రజాదర్బార్ వాల్ పోస్టర్లను నివాస గృహాల గోడలకు అతికించి కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీసా రామకృష్ణ, రాజు, గ్రామ పెద్దలు బలరాం, రామ్మూర్తి, సుందరరావు, రామ చెందర్, తిరుపతి, లింగమ్మ, మహిళలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకారుల అభివృద్ధి

పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

విశాలాంధ్ర - యస్. రాయవరం :వైసీపీ ప్రభుత్వం లో మత్స్యకారుల అభివృద్ధికి కృషి జరుగుతుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. సోమవారం మండలంలోని కొరుప్రోలు గ్రామంలో ఫిష్ ఆంధ్ర పేరుతో సముద్ర ఉత్పత్తుల అమ్మకాలు దుకాణం ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతీయ మత్స్యకార దినోత్సవం శు భాకాంక్షలు తెలియజేశారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మణరావు, వైసీపీ నాయకులు పొలిశెట్టి పెద ఈశ్వరరావు, చేకూరి రామచంద్రరాజు, మాతా గురునాథరావు తదితరులు పాల్గొన్నారు.

మార్కెటింగ్ చైర్మన్ రాజా రమేష్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: అరుకు నియోజకవర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ కిలో రాజా రమేష్‌కు సొవ్వ గ్రామ ప్రజలు, వైసిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల నాయకులు బాకా సింహాచలం మాట్లాడుతూ మార్కెటింగ్ యార్డు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రాజా రమేష్ మొట్టమొదటిసారిగా శుభ గ్రామపంచాయతీలో సందర్శించడం ఎంతో శుభ పరిమాణామని ఆయన చెప్పారు. రాజా రమేష్ మాట్లాడుతూ వివిధ రకాల కాయగూరలతో పాటు అంతర్జాతీయ పంటల సాగులో మండలంలోని సొవ్వా పంచాయితీ గిరిజనులు ముందున్నారని ఆయన చెప్పారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు గోబెల్ శెట్టి, వైసిపి నాయకులు నర్సింగ్ ఆ పంచాయతీ మహిళలు గిరిజనులు పాల్గొన్నారు.

మొబైల్ పోతే ఈ యాప్ ద్వారా తిరిగి పొందండి

విశాలాంధ్ర - అనకాపల్లి: మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న, ఇతర కారణాల వలనపోయినటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి బాధితులకు అందజేసేందుకు అనకాపల్లి జిల్లా పోలీసు వాట్సాప్ నెంబర్ 95052-00100కు తక్షణమే హాయ్ అని టైప్ చేయడం ద్వారా పోలీసు సేవలు పొందవచ్చు అని జిల్లా ఎస్పీ గౌతమి శాలి తెలిపారు. మొబైల్ ఫోను పోగొట్టుకుంటే పోలీసు స్టేషన్లో ఫిర్యాదులు ఇవ్వడానికి కొన్ని ఇబ్బందులు పడేవారని, దాని కారణంగా కొంత మంది ప్రజలు ఫోను పోగొట్టుకొని ఆర్థికంగా నష్టపోతున్నారనే భావనతో ప్రత్యేకంగా ఒక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లా పోలీసు వాట్సప్ నెంబర్‌కు హాయ్ అని టైప్ చేయడం ద్వారా మీకు వచ్చే http://akpmobiletracker.in లింకు నొక్కడం ద్వారా మిస్సింగ్ మొబైల్ వివరాలు నమోదు చేయాలన్నారు.

93వ వార్డులో సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - పెందుర్తి: జి.వి.యం.సి. 93వ వార్డు దుర్గానగర్ ప్రజలతో కార్పోరేటర్ రాపర్తి కన్నా స్తానిక సమస్యలపై సోమవారం చర్చించారు. మెకానిక్ రాజు, యువత అధ్యక్షుడు సూరిశెట్టి శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో దుర్గానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రమణి తదితరులు పాల్గొని స్థానిక సమస్యలను కార్పోరేటర్‌కు వివరించారు. ఈ మధ్యకాలంలో కోలనీలో దొంగతనాలు ఎక్కువ జరుగుతున్నాయని అదేవిధంగా శ్మశానం వెనుకన ఉన్న రోడ్డు, కాలువలు వేయాలని రెండు కరెంటు స్థంభాలు కావాలని అదేవిధంగా రాత్రిపూట లైట్లు వెలగడం లేదని పారిశుధ్యం లోపించిందని స్థానికులు తెలియపరిచారు. ఈ సమస్యలపై స్పందించిన కార్పొరేటర్ రాపర్తి కన్నా రోడ్లు కాలువలు నిమిత్తం 15 లక్షలు మంజూరు అయిందని త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రజక సంఘం అధ్య క్షులు అప్పారావు. గణేష్ , ఈగల వాసు, మహిళలు యువకులు పాల్గొన్నారు.

జేఏసీ జిల్లా కన్వీనర్‌గా ఉండే నైతిక అర్హత రామరావుదొరకు లేదు

విశాలాంధ్ర - అరకులోయ: ఆదివాసీ ఉద్యమ జేఏసీ జిల్లా కన్వీనర్‌గా వుండే అర్హత రామరావు దొరకు లేదని యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు విమర్శించారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక మండల కేంద్రంలోని గిరిజన సంఘం కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 1/70 చట్ట ఉల్లంఘన పై జేఏసీ ఉద్యమాన్ని పాలకులకు తాకట్టు పెట్టిన రామారావు దొర యుటిఎఫ్ ను విమర్శించే నైతిక హక్కు లేదని చెప్పారు. 1/70 చట్టం అమలు పేరుతో గిరిజన, ఉద్యోగ, ఉపాధ్యాయుల,విద్యార్థి, మహిళ, కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పడిన జె.ఏ.సి నీ రామరావు దొర తన వ్యక్తిగత, రాజకీయ అవసరాలకు అనుగుణంగా వాడుకుంటున్నారని చెప్పారు. గిరిజన ఉద్యమాన్ని పాలకులకు తాకట్టు పెట్టిన రామరావు దొర కు జె. ఏ.సి జిల్లా కన్వీనర్ గా ఉండే నైతిక అర్హత లేదన్నారు.

స్వర్గ లింగేశ్వర స్వామి సన్నిధిలో భారీ అన్నదానం

విశాలాంధ్ర- వి.మాడుగుల: అనకాపల్లి జిల్లా వి.మాడుగులలో పాండవుల కొండ సమీపంలో కొలువు దీరిన శ్రీ స్వర్గ లింగేశ్వర స్వామి వారి ఆలయ సన్నిధిలో సోమవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకుని నాలుగో సోమవారం ఈ కార్యక్రమాన్ని ఆలయ పున నిర్మాణ కమిటీ సభ్యులు సారథ్యంలో ప్రజల సహకారంతో చేపట్టారు. వేకువ జాము నుండి ఆలయంలో ఆలయ అర్చకులు నున్న శ్రీనివాసాచార్యులు చేతులు మీదుగా జరిగాయి. మాడుగుల ఎస్సై దామోదర్ నాయుడు, తహశీల్దార్ పి వి రత్నం, ఇంఛార్జ్ ఎంపిడిఓ మీనా కుమారితో పాటు , వివిధ రాజకీయ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు స్వామి వారిని దర్శించుకున్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పాటు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురంలో రూ.332 కోట్లతో ఫిషరీస్ యూనివర్సిటీకి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. విశాఖపట్నం జిల్లా నుండి ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన కలెక్టర్ డా.ఎ .మల్లికార్జున పాల్గొన్నారు. ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై. యస్ .జగన్ మోహన్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. సుమారు రూ.3300 కోట్లతో వివిధ పనులకు ముఖ్యమంత్రి ప్రారంబోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు. జిల్లా కలెక్టర్ డా.ఎ .మల్లికార్జున , ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పాల్గొని ముఖ్యమంత్రి ప్రత్యక్ష కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన , ఫిష్ ఆంధ్రా పథకం ద్వారా ఆర్టీసీ కాంప్లెక్స్, జగదాంబ ప్రాంతాల్లో ఫిష్ కియాస్క్ ఏర్పాటుకు లబ్ధి పొందిన అర్జుల్ల దేవుడమ్మ , బీ. వెంకటేశ్వరరావులకు అనుమతి పత్రాలు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేతో కలిసి అందజేశారు. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ టి.సుమలత, వివిధ మత్స్య సంఘ నాయకులు జానకి రాము, వీర్రాజు, కొండబాబు, లక్మణరావు, కోపరేటివ్ ప్రెసిడెంట్ టి.గురుమూర్తి పాల్గొన్నారు.

డిసెంబర్ నాటికి టిడ్కో గృహాలు అందించేందుకు చర్యలు

టిడ్కో రాష్ట్ర చైర్మన్ ప్రసన్నకుమార్

విశాలాంధ్ర-యలమంచిలి: డిసెంబర్ నెలాఖరు లోగా టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ చెప్పారు. సోమవారం ఆయన యలమంచిలి పట్టణంలో టిడ్కో నివాసాలను సందర్శించారు. పనుల పురోగతిని మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణిని, టిడ్కో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలిలో టిడ్కో పథకంలో 432 టిడ్కో ఇళ్లు నిర్మాణాలలో ఉన్నాయని, 97శాతం వరకు పూర్తయ్యాయని ఆయన చెప్పారు. టిడ్కో లబ్ధిదారులను బ్యాంకర్లతో అనుసంధానం చేసే ప్రక్రియను ఎంత వరకు వచ్చిందో కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. సుమారు రూ.11,54,40,000బ్యాంకర్ల నుంచి మంజూరు కావాల్సి ఉండగా రూ.7,85,44,000 కోట్లు వరకు మంజూరైందని అధికారులు చెప్పారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ పి.రమా కుమారి,మున్సిపల్ డి ఈ వీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా, కౌన్సిలర్లు సత్తిబాబు మున్సిపల్, టిడ్కో అధికారులు,తదితరులు ఉన్నారు.

మత్స్య సంపద నాశనం చేసే పరిశ్రమలను ఏర్పాటు చేయెుద్దు

జాతీయ మత్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు

విశాలాంధ్ర - పాయకరావుపేట: సముద్రంలో మత్స్య సంపదను నాశనం చేసే సముద్రం తీర ప్రాంతం వెంట పరిశ్రమలను ఏర్పాటు చేయెుద్దని జాతీయ మత్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాయక రావుపేట మండలం, కొర్లయ్యపేట గ్రామంలో జాతీయ మత్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోస అప్పలరాజు ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారులను మోసం చేస్తుందని, ఎస్ ఈ జెడ్, పెట్రో కారిడార్ పేర్లతో విష పూరితమైన పరిశ్రమలను సముద్ర తీరం వెంట ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన పరిశ్రమల నుండి విడుదల చేసే వ్యర్థాలను సముద్రంలోకి వదలడం ద్వారా మత్స్య సంపద నాశనం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల అధ్యక్షులు కారే శ్రీనివాస్, ఉప్పాడ సర్పంచ్ ఉమ్మడి జాను, మూలపేట సర్పంచ్ కంబాల లక్ష్మణ్, సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గిరిజన దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: స్వతంత్ర పోరాటంలో గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు వారి సేవలను స్మరించుకుంటూ వారం రోజులపాటు నిర్వహించిన గిరిజన దినోత్సవం 2022 లో భాగంగా ఏడు కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా 15 న గిరిజన కార్నివాల్, 15 - 17 వరకు ట్రైబల్ ఫెస్టివల్, 18న స్వచ్ క్యాంపెయిన్, 19 - 20 న రాష్ట్ర స్పోర్ట్స్ గేమ్స్, ఆటలు, పాటలు, ఎస్సే రైటింగ్, ఎలోక్యూ షన్, డ్రాయింగ్ పెయింటింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సోమవారం ముగింపు కార్యక్రమం సందర్భంగా గిరిజన సాంస్కృతిక, శిక్షణ మిషన్ ఆధ్వర్యంలో గాయిత్రి విద్యా పరిషత్ కాలేజ్ కన్వోకేషన్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రొనంకి గోపాలకృష్ణ, ఐఏఎస్, ప్రాజెక్ట్ అధికారి, పాడేరు ఐ. టి. డి. ఏ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఆలాగే మరొక అతిథిగా జి. సురేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్, గిరిజన సహకార సంస్థ, మరొక అతిథిగా ప్రొఫెసర్ యస్.రజినీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో గల అన్నీ ఐ టి డి ఎ ల నుంచి విద్యార్థులుచే సైన్స్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయడం జరిగింది.

రాష్ట్ర స్థాయిలో ఎంపికై ప్రదర్శనలో పాల్గొన్న ప్రథమ, ద్వితీయ, తృతీయ లకు బహుమతులు ప్రశంసా పత్రాలు తో అందజేసినట్లు గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చినబాబు తెలిపారు.

గిరిజనుల భూములను ఆక్రమిస్తే సహించం

ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు సాయిబాబా

విశాలాంధ్ర - అరకులోయ: అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకు, పాడేరు నియోజకవర్గ కేంద్ర పరిధిలో గల మండలాల్లో గిరిజన చట్టాలను, హక్కులను కాలరాస్తూ వ్యతిరేకంగా గిరిజనుల భూములను అన్యక్రాంతంగా అనుభవిస్తున్న గిరిజనేతురులరా ఖబర్దార్ అంటూ సోమవారం ఆదివాసి సేన రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపీటీసీ సాయిబాబా దురియా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన భూ అక్రమదారులారా ఇకపైన మీ ఆటలు సాగనివ్వం మా చట్టాలు జోలికొస్తే సహించేది లేదు...మా గిరిజనుల భూములు జోలికొస్తే న్యాయ పోరాటానికి మేము సిద్ధమన్నారు. ఇన్నాళ్లు పాలకులు మాచట్టాలు మా హక్కులను కాపాడుతారని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలు తరబడి పోరాటాలు చేసుకుంటూ వస్తూనే ఉన్నామని అయితే పాలకులకు కనీసం చీమకుట్టినట్లు అనిపించట్లేదని అన్నారు. ఇటీవల గిరిజన చట్టాలు హక్కులపై జరుగుతున్న అన్యాయంపై గౌరవ మాజీ చీఫ్ జస్టిస్ ప్రస్తుత హైకోర్టు అడ్వకేట్ శ్రీ శ్రావణ్ కుమార్ ను కలిసి అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలను క్లుప్తంగా వివరించినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు డాక్టర్ కేకేఆర్ విద్యార్థులు

విశాలాంధ్ర - పెందుర్తి: రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు చినముసిడివాడ డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. కణితి జడ్పి హైస్కూల్ లో ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి త్రో బాల్, ఖో-ఖో క్రీడల ఎంపికలకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో కేకేఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు కె.భార్గవి, బి.నీరజ్, ఆశ్రిత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. వీరిని ప్రధానోపాధ్యాయులు వి.ఈశ్వరరావు, ఉపాధ్యా యులు, పీఈటీ

త్రికంటి భీమేశ్వర స్వామిని దర్శించుకున్న బెహరా

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు పెట్రోల్ బంక్ దగ్గర శ్రీ వీరాంజనేయ సిద్ధి వినాయక కాత్యాయని సమేత త్రికంటి భీమేశ్వర స్వామి దేవాలయం లో కార్తీక మాసం నాలుగవ సోమవారం సందర్భంగా జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వార్డు అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, ది కోపరేటివ్ బ్యాంక్ సొసైటీ డైరెక్టర్ గేదెల మురళీకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ మార్కండేయ రాజశేఖర్, ధర్మకర్త సభాపతి కమలాదేవి, గోల్కొండ శ్రీనివాసరావు, కడిమి రామకృష్ణ, సంపంగి కామేష్ పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - మల్కాపురం నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు సెయింట్ ఆన్స కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ముగింపు సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గ్రంథాలయాల వల్ల విజ్ఞానం పెరుగుతుందని, పరిశోధనలు బలోపేతం అవుతాయని అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించిన గ్రంథాలయాధికారి జి.శిరీషను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి తదితరులు పాల్గొన్నారు.

గంజాయితో ఇద్దరు వ్యక్తులు అరెస్టు

విశాలాంధ్ర - కొయ్యూరు: గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కొయ్యూరు ఎస్సై రాజారావు తెలిపారు. మండలంలోని చింతవానిపాలెం గ్రామ శివారులలో తమ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బాలరేవుల వైపు నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి తనిఖీ చేశామన్నారు. వారి వద్ద నాలుగు కిలోల గంజాయిని కనుగొని గంజాయితో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనపరచుకొని ఇద్దరు నిందితులైన కాకినాడ జిల్లా పిఠాపు రానికి చెందిన లక్ష్మణ్, మండలంలోని బూదరాళ్ల పంచాయతీ పిల్లపాడు గ్రామానికి చెందిన మర్రి బాలయ్యలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రాజారావు తెలిపారు.

జనసేనలో చేరికలు



విశాలాంధ్ర - జి.మాడుగుల: అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం నుర్మతి పంచాయతీ పెద వాకపల్లిలో జి.మాడుగుల మండల జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు చినవాకపల్లి గ్రామస్తులు జనసేనలో చేరారు. జనసేనపార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ డా. వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో చేరారు. గ్రామస్థాయిలో ప్రశ్నించే తత్వం వాకపల్లి యువత తీసుకోవాలని, చట్టసభల్లో మన ఆదివాసీల వైపు పోరాడే నాయకులకు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రమణ, మసాడి భీమన్న, కొర్ర భానుప్రసాద్, మసాడి సింహాచలం, రమణ, సోమన్న, నాగేశ్వరరావు, సూరిబాబు, పాడేరు మండల ఉపాధ్యక్షులు సీసాలి భూపాల్, అశోక్ కిల్లో, అశోక్ సాలేబు, సంతోష్ మజ్జి, తదితరులు పాల్గొన్నారు.

నెల్లిముక్కు శివాలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: నాలుగో సోమవారం కావడంతో పెదగంట్యాడ నెల్లి ముక్కు శివాలయం భక్తులతో పోటెత్తింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని గంధం శ్రీను, హెచ్ ఎంఎస్ నాయకులు దొమ్మటి అప్పారావు, నమ్మి అప్పారావు, గుండేని అప్పల రెడ్డి, ముద్దురీ శ్రీరామ్ మూర్తి, కణితి అప్పలరాజు, ముదుర్తి సాంబ, ద్వారపూడి గురునాథ్, కొమ్మజి మహేష్, ఎం.రామ్ గోర్స్, సూరిబాబు, ఎర్రమల సూరి సిహెచ్ ఈశ్వరరావు, పొదుగుగఫు ప్రసాద్, ఎం.అప్పలరాజు, ఎం.రామకృష్ణ, ఎం.శ్రీను, కొమ్మోజి కిషోర్, పూడి హరీష్, సిహెచ్ సతీష్, నక్క స్వామి, గోర్స్ సురేష్, నక్క శ్రీను, ఎం లక్ష్మణరావు, వై.ప్రసాద్, కొమ్మోజి శ్రీను, పెదపాడు స్వామి ఎం.మణికంఠ, కె.హరి, ఎం.నరేష్ పాల్గొన్నారు.

బస్సును తగలబెట్టిన మావోయిస్టులు

విశాలాంధ్ర - సీలేరు: ఆంధ్రా చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో మావోయిస్టులు సోమవారం తెల్లవారుజామున రెచ్చిపోయారు. నవంబర్ 22న జరిగే బస్తర్ డివిజన్ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ ప్రయాణీకులతో వెళ్తున్న బస్సును తగులబెట్టారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణ్‌పూర్ జిల్లా పరిధిలో పఖంజూర్-కొయిలబెడాలో మావోయిస్టులు సోమవారం తెల్లవారుజామున ఈ ఘాతకానికి పాల్పడ్డారు. గత నెల 30న మావోయిస్టు నాయకులు దర్శన్ జగేష్లు మరో ఇద్దరు స్థానికులతో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తుండా పోలీసులు పట్టుకుని క్రూరంగా హింసించి దర్శన్ జగన్లను బూటకపు ఎన్ కౌంటర్ చేసి స్థానికులపై తప్పుడు కేసు నమోదు చేశారని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) నార్త్ బస్తర్ డివిజనల్ కమిటీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున బస్సును తగులబెట్టి కరపత్రాలను మావోయిస్టులు వెదజల్లారు.